

నేటి దినపత్రిక
# సూర్య
గుంటూరు
పల్నాడు
www.suryaa.com
శనివారం 29 నవంబర్ 2025 - పేజీలు 10


## అణగారిన వర్గాల అభ్యున్నతికి
# జ్యోతిరావు పూలే కృషి



**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. మహ్మాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేశారన్నారు. తొలి బాలికలకు పాఠశాల స్థాపించడమే కాకుండా, ఆ పాఠశాలలో అన్ని

2లో

## కాటూరి ఆర్ట్ గ్యాలరీ సందర్శించిన
# పెనుగొండ పీఠాధిపతి




**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి కాటూరి ఆర్ట్ గ్యాలరీని పెనుగొండ వాసవి దేవాలయ పీఠాధిపతి, పరమ పూజ్య శ్రీ ప్రజ్ఞ సరస్వతి( బాల స్వామీజీ) సందర్శించారు. కాటూరి ఆటు గ్యాలరీలో శిల్పులు నూతనంగా పతీర్చిదిద్దిన ధాన్యం బండితో వస్తున్న రైతు విగ్రహాన్ని స్వామిజీ ఆవిష్కరించారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీ లో ఉన్న ఐరన్ స్క్రాప్, స్టెయిన్లెస్ స్టీల్, బ్రాంజ్ ,ఫైబర్ విగ్రహాలను ఆసక్తిగా తిలకించారు. ప్రముఖ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు కుమారులు శిల్పులు రవిచంద్ర, శ్రీ హర్ష ఎంతో గొప్ప కళాఖండాలను తయారు చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటూరి శిల్పశాలలో రూపుదిద్దుకున్న విగ్రహాలు జీవకళతో ఉట్టిపడేలాగా సజీవంగా తీర్చిదిద్దడం అభినందనీయ మన్నారు. రైతు, సైనికుడు దేశానికి ఎంతో ముఖ్యమని వారు లేనిదే జీవన గమనం కష్టమన్నారు. దేశానికి వెన్నెముక రైతన్న అని రైతు విగ్రహాన్ని ఆవిష్కరించటం చాలా ఆనందంగా ఉందని స్వామీజీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళా రత్న కాటూరి

2లో

# ప్రాంగణ నియామకాల్లో ఆర్.వి.ఆర్ - జె.సి. ప్రతిభ

**- 30 మంది విద్యార్థులకు**
**రూ.5.5 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగాలు**




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ఇటీవల తమ కళాశాలలో ప్రముఖ సంస్థలు ఎల్ట్రానిక్స్, జె.ఎస్.డబ్ల్యూ, సూర్యాటెక్ సొల్యూషన్స్ కంపినీలు నిర్వహించిన ప్రాంగణాల ఎంపికల్లో 30 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వివిధ హెూదాల్లో వార్షికంగా 5.5 లక్షల రూపాయల ప్యాకేజీతో నియమించబడి, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ. 10,000 స్టైపెండ్ అందుకోనున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం నాడు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. తమ కళాశాలలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే ధ్యేయంతో, కంపెనీల అవసరాలకు అనుగుణంగా విద్యా బోధనతో పాటూ, నూతన సాంకేతిక ఆవిష్కరణల వైపు ద్రుష్టి సారిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్

వివరాలు 2లో...

# మా-ఏపి సభ్యుల రెన్యువల్ తప్పనిసరి

**- దిలీప్ రాజా**

**తెనాలి, మేజర్ న్యూస్ :** మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా- ఎపి)లో రెండు సంవత్సరాల సమయం పూర్తయిన సభ్యులందరు తప్పనిసరిగా రెన్యువల్ చేపించుకోవాలని 'మా-ఏపీ' వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. తెనాలి రూరల్ మండలం పెదరావూరు ఫిలిం స్టూడియోస్ లో శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 500 సభ్యులు తమ సభ్యత్వాలను రెన్యువల్ చేయించోకోవాల్సి ఉందన్నారు. జీవితం కాల సభ్యత్వం ఉన్న సభ్యులకు మినహాయింపు ఉందన్నారు. నూతనంగా ' మా- ఏపి' లో సభ్యత్వం తీసుకున్నా, రెన్యువల్ చేపించుకున్నా ఎలాంటి రుసుము

వివరాలు 2లో...

## ప్రముఖ సాహితీ వేత్త రవికృష్ణకు
# కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక అవార్డు ప్రదానం

గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: సాహిత్య రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను **2025**వ సంవత్సరానికి ప్రముఖ రచయిత, సాహితీవేత్త, సంపాదకులు మోదుగుల రవికృష్ణను కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక సాహితీ అవార్డుకు ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. గుంటూరు బ్రాడీపేట లోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం హాలులో గురువారం యుటిఎఫ్, సాహితీ స్రవంతి, ప్రజాశక్తి బుక్ హౌస్ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ లక్ష్మణరావు

వివరాలు 2లో...

## అపరిశుభ్రత స్థల యజమానులకు
# నోటీసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం విజయపురి కాలనీ, పాండురంగ నగర్, ఇన్నర్ రింగ్ రోడ్, ఆర్టీసి కాలనీ, ఐపిడి కాలనీ, పొన్నూరు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య,

వివరాలు 2లో...

# జాబ్‌మేళాకు విశేష స్పందన



మంగళగిరి, మేజర్ న్యూస్: డాన్ బాస్కో టెక్ సొసైటీ, ఎస్ బీ ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డాన్ బాస్కో టెక్ సొసైటీ ఏపీ, తెలంగాణ ప్రాంతాల మిస్ అండ్ ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్ జి. బాలరాజు మాట్లాడుతూ డాన్ బాస్కో టెక్ సొసైటీ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించగలగడం మా సంస్థకు గర్వకారణంగా ఉందన్నారు. డాన్ బాస్కో టెక్ సొసైటీ యువతకు నైపుణ్యాలు పెంపొందించటం, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు తమ వంతు సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 256 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో 112 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మిగతా అభ్యర్థులు ఉద్యోగం పొందేలా సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగం అవకాశం పొందలేక పోయిన అభ్యర్థులకు యర్రబాలెం జేఎంజే ఫార్మేషన్ హౌస్‌లో డ్రోన్ %౮% సోలార్ టెక్నాలజీపై ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన వెంటనే వారికి ప్లేస్మెంట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో ఫాదర్ జీవన్, జేఎంజే ఫార్మేషన్ హౌస్ సిస్టర్ జ్ఞాన తో డాన్ బాస్కో టెక్ సొసైటీ సిబ్బంది కల్పన, సరస్వతి, వినయ్, గోపి, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి

మొదటి పేజీ తరువాయి

కులాలకూ ప్రవేశం కల్పించారన్నారు. వితంతు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే కాకుండా జ్యోతిరావు పూలే స్వయంగా వితంతువులకు వివాహాలు కూడా జరిపించారన్నారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో బీసీ గురుకుల పాఠశాలలను స్థాపించిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. బీసీలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక గుర్తింపు సీఎం చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకటగురుమూర్తి, డూండీ రాకేశ్, పేరేపి ఈశ్వర్, బ్రహ్మ చౌదరి, యాటగిరి రాంప్రసాద్, యర్రబోతు రమణారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపరిశుభ్రత స్థల యజమానులకు నోటీసులు

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకోక పోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలు ఫిర్యాదులు కూడా అందుతున్నాయన్నారు. వార్డ్ సచివాలయాల వారీగా అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి, యజమానులకు శుభ్రం చేసుకోవాలని నోటీసులు అందించాలని ఆదేశించారు. అలాగే ఎస్ఎస్ ల వారీగా కేటాయించిన ట్రాక్టర్ల ద్వారా డివిజన్లలో రోడ్ల పక్కన చెట్ల కొమ్మలు, డివైడర్ల పై చెత్త తొలగించాలన్నారు. ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి, అపరాధ రుసుం విధించాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. పాండురంగ నగర్ సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మాణం చేస్తున్న భవనాన్ని గమనించి, ప్లానింగ్ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం నోటీసులు ఇచ్చి, చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, నూతనంగా ఏర్పాటు చేసే రోడ్డు ఎండ్ టు ఎండ్ ఉండేలా ప్రతిపాదనలు ఉండాలని, డ్రైన్ల నిర్మాణం చేసిన అనంతరమే రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఇ.వి.ఎం గోడౌన్ ను తనిఖీ చేసిన డి.ఆర్.ఓ

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : గుంటూరులో ఉన్న ఇ.వి.ఎం గోడౌన్ ను జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి శుక్రవారం తనిఖీ చేశారు. కాలానుగుణ (పీరియాడికల్) తనిఖీల్లో భాగంగా సంబంధిత అధికారులు, ప్రతినిధులతో కలిసి తనిఖీ నిర్వహించారు. నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ఫిరంగిపురం రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో భద్ర ఉన్న గోడౌన్ ను రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మా-ఏపి సభ్యుల రెన్యువల్ తప్పనిసరి - దిలీప్ రాజా

మొదటి పేజీ తరువాయి



చెల్లించవలసిన అవసరం లేదని ఉచితంగా చేస్తామని ద దిలీప్ రాజా స్పష్టం చేశారు. 2026 మార్చి 31 లోగా రెన్యువల్ చేయించని సభ్యుల సభ్యత్వాలు సంస్థ నియమ నిభంధనల మేరకు రద్దు అవుతాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సభ్యులు పినపాటి సురేష్ బాబు, ఇంటూరి విజయ భాస్కర్, హరిబాబు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్

యడ్లపాడు (చిలకలూరిపేట), మేజర్ న్యూస్: చిలకలూరిపేట పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యభిచార గృహంపై పోలీసులు శుక్రవారం దాడి చేసి, దానిని నిర్వహిస్తున్న మహిళతో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేశారు. స్ పోలీసులు తెలిపిన వివరాలప్రకారం పట్టణం లోని గుండయ్యతోట కు చెందిన మన్నేపులి సుధా లక్ష్మీ బ్యాంక్ కాలనీలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని అందులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పట్టణ పోలీసులకు విశ్వసనీయ సమాచారం మేరకు చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. రమేష్ తన పోలీస్ సిబ్బందితో కలిసి సదరు ఇంటిపై శుక్రవారం దాడి చేశారు.పోలీసులు జరిపిన దాడిలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న మన్నేపులి సుధా లక్ష్మితో పాటు, వ్యభిచారానికి వచ్చిన ఇద్దరు విటులు శ్రీగిరి రాజు ఉమా మహేశ్వరరావు,షేక్ మొహిద్దిన్ షరీఫ్ లను అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది అని తెలిపారు.

## 30న ఎస్ .హెచ్.ఓ.లో మెదడు, నరముల వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: సర్వీస్ హెల్ప్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మధుమేహం నిరోధక మాసం సందర్భంగా ప్రతి ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 30వ తేదీ ఆదివారం "మెదడు నరముల వ్యాధుల ఉచిత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో మెదడు నరముల వైద్య నిపుణులు డాక్టర్ నటరాజ .పి పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు మధుమేహ బాధితులలో పక్షవాతం, డయాబెటిక్ న్యూరోపతి , చికిత్స విధానాలు,జీవన సరళిలో మార్పులు, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

# ప్రాంగణ నియామకాల్లో ఆర్.వి.ఆర్ - జె.సి. ప్రతిభ

మొదటి పేజీ తరువాయి

రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎట్రానిక్స్ ప్రాంగణ నియామకంలో డేటా సైన్స్ విభాగం నుండి ఒకరు, సి ఎస్ ఈ విభాగం నుండి ముగ్గురు నియమించబడ్డారని, జె ఎస్ డబ్ల్యు ప్రాంగణ నియామకంలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగ నుండి ముగ్గురు , ఈ ఈ ఈ విభాగం నుండి ఒకరు నియమించబడ్డారని, సూర్యాటెక్ సొల్యూషన్స్ కంపెనీ ప్రాంగణ నియామకంలో ఈ సి ఈ విభాగం నుండి 19 మంది , ఈ ఈ ఈ విభాగం నుండి ముగ్గురు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ %౮% ఆర్%౮%డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ట్రెనింగ్ %౮% ప్లేస్మెంట్ అధికారులు శ్రీ సి. హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్మెంట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ప్రముఖ సాహితీ వేత్త రవికృష్ణకు కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక అవార్డు ప్రదానం



మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ 2021 నుండి సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేసిన వారికి ప్రతి సంవత్సరం కొమ్మారెడ్డి కేశవరెడ్డి పేరిట వారి కుటుంబ సభ్యులు స్మారక సాహిత్య అవార్డుతో పాటు రూ.25 వేలు నగదు ప్రోత్సాహకం అందజేయడం అభినందనీయమ న్నారు. కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక సాహితీ అవార్డుకు మోదుగుల రవికృష్ణను ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ తెలుగు ఉపాధ్యాయునిగా, సమన్వయకర్తగా, సంపాదకులుగా, ప్రచురణ కర్తగా తెలుగు భాషకు, సాహిత్య రంగానికి త్రికరణ శుద్ధితో అవిరళ కృషి చేస్తున్న మోదుగుల రవికృష్ణకు ఈ అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. సభాధ్యక్షులు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవభావం కలిగేలా వారిలో నైతిక విలువలను ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు. తొలుత కీ.శే. కొమ్మారెడ్డి కేశవరెడ్డి చిత్రపటానికి అతిథులు, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ డి. ఆంజనేయ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు. రాజశేఖర రావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కళాధర్, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కాటూరి ఆర్ట్ గ్యాలరీ సందర్శించిన పెనుగొండ పీఠాధిపతి

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ బ్రాంజ్, ఫైబర్, పంచలోహ, స్టెయిన్లెస్ స్టీల్, ఐరన్ స్క్రాప్ తో చేసిన విగ్రహాలతో దేశంలోనే పెద్దదైన కాటూరి ఆర్ట్ గ్యాలరీని నిర్వహిస్తుండడం గర్వంగా ఉందన్నారు. ఇప్పటికీ ఎంతోమంది ప్రముఖులు ఈ ఆర్ట్ గ్యాలరీని సందర్శించారని చెప్పారు. 20 టన్నుల ఐరన్ స్క్రాప్ వినియోగించి చత్రపతి శివాజీ మహారాజ్ ఆరు పలకల మండపంలో ఆసీనులైనటువంటి విగ్రహాన్ని తయారు చేస్తున్నామని త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కళాఖండాల్లో కొన్నింటిని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఉండాలి అనే ఉద్దేశంతో ముందుగా విజయనగరం హంపిలోని శిథిలావస్థలో ఉన్న రథాన్ని పోలిన రథాన్ని తయారు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే మరింత గొప్ప కళాఖండాలు సృష్టిస్తామని తెనాలికే కాకుండా రాష్ట్రానికి శిల్పకళ ద్వారా మరింత పేరు తీసుకొస్తామని కాటూరి తెలిపారు. అనంతరం స్వామీజీ ను కాటూరి దంపతులు ఘనంగా సత్కరించారు. తమ ఆర్ట్ గ్యాలరీ సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిటిడి దాస ప్రాజెక్ట్ చైర్మన్ గోవాడ వాసు, షణ్ముఖ జువెలరీస్ అధినేత పెనుగొండ వెంకటేశ్వరరావు ఉన్నారు.

# బహుజనల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు పూలే

-వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** బహుజనల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి కొనియాడారు. జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా శు క్రవారం నగరంలోని వైస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుదు హనుమంతరావు మాట్లాడుతూ మహిళల ఉన్నతి కోసం పాటుబడిన గొప్ప నేత మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించడమే కాకుండా స్వయంగా తన భార్య సావిత్రీబాయి పూలేని చదివించి టీచర్ని చేసి ఎంతోమంది మహిళలకు ప్రేరణగా నిలిపారన్నారు. ఇన్చార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ 175 ఏళ్ల క్రితమే కుల వివక్షతకు వ్యతిరేకంగా పూలే పోరాడారని, ఆయన ఆశయాలను తన ఐదేళ్ల పాలనలో వైయస్ జగన్ కొనసాగించారని గుర్తు చేసారు. మహిళలకు పాలనలో పెద్ద పీట వేసి 50 శాతం పదవులు ఇచ్చి ప్రోత్సహించారని, ప్రభుత్వంలో కీలకమైన హోంమంత్రి, డిప్యూటీ సీఎం పదవులతో పాటు కార్పొరేషన్ చైర్పర్సన్లు, జిల్లా పరిషత్ చైర్పర్సన్లుగా, మేయర్లుగా మహిళలకు అవకాశం ఇచ్చి గౌరవించారని గుర్తు చేశారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా వైయస్ఆర్సీపీ హయాంలోనే విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ, అమరా నాగయ్య, సంకే సునీత, మాలక్ బాబు, ఈదులమూడి డేవిడ్ రాజు, మల్లవరపు సుధారాణి, కుంచాల కృష్ణ కిషోర్, మున్నంగి వివేకానంద రెడ్డి, భూక్యా షాలిని, ఈపూరి ఆదాం, నూతక్కి జోష్, ఎం డి ఫిరోజ్, గోరేబాబు, గంజి షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీపీ ప్లాంట్ను పరిశీలించిన కేంద్ర బృందం

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పూలే కాలనీలోని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ బృందం శుక్రవారం సందర్శించింది. స్వచ్ఛ భారత్ అడ్వైజర్ జేబీ రవీంద్ర, దీపక్ గోయల్, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు నాగేశ్వరరావు, వినయ్ తదితరులు ప్లాంట్ పని తీరును పరిశీలించారు. మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, పబ్లిక్ హెల్త్ అధికారులను అడిగి ప్లాంట్ నిర్వహణ, వినియోగం, సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డీఈ శివరామ కృష్ణ, ఏఈ ఫణీంద్ర పలువురు అధికారులు ఉన్నారు.

## కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ శాఖలో కొత్తపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన హెడ్కానిస్టేబుల్ ఇంద్రరావు, తుళ్లూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఏఎస్సై ఎల్. రవీంద్రబాబు అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెదారు. మరణించిన ఇద్దరు పోలీస్ సిబ్బంది కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం లక్ష్యంగా, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున, మొత్తంగా రెండు లక్షల రూపాయల కార్పస్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఈ ఇద్దరు పోలీస్ సిబ్బంది చేసిన సేవలు ఎంతో విలువైనవి. వారి సేవలను మేము మరువలేం. వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది" అని భరోసా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం

- ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం. ఇర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువ చేసేందుకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.



## నవులూరులో కంపచెట్లు తొలగింపు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నవులూరు ఎంఎస్ఎస్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీలో రహదారుల వెంబడి పెరిగిన కంపచెట్లను తొలగించారు. ఆయా కాలనీలకు వెళ్లే రహదారుల వెంబడి వర్షాలకు కంప చెట్లు అధికంగా పెరిగి స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి గాయాల భారిన పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం నగర కమిషనర్ అలీం బాషా నవులూరు పర్యటన సందర్భంలో స్థానికులు కంపచెట్లను తొలగించాలని విన్నవించారు. ఈ నేపథ్యంలో స్పందించిన కమిషనర్ శుక్రవారం జేసీబీని ఏర్పాటు చేయించి కంపచెట్లను తొలగించే చర్యలు తీసుకున్నారు. రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడంతో ఆయా కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి నియామకానికి పరిశీలన

**మాచర్ల మేజర్ న్యూస్:** ఏఐసిసి ఆదేశాల మేరకు ఈరోజు మాచర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మార్పు గురించి సమాచారం తెలుసుకోవడానికి ఏ ఎస్ సి సి పరిశీలకులు రాజస్థాన్ శాసన సభ్యురాలు శ్రీమతి శిఖా బరాలా గారు నియోజకవర్గంలో ని మండల అధ్యక్షుల,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీసెల్ నాయకుల అభిప్రాయాలను వేరువేరుగా తెలుసుకున్నారు. ఈ సమాచారాన్ని అధిష్టానానికి తెలియజేస్తామని అన్నారు.అంతిమంగా బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని పటిష్ఠ పరిచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నీ నిగ్గదీస్తుంది అని ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహా పరిశీలకులు తోట శివనాగేశ్వరవు, ఖుర్షిదా,జిల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ మండల పార్టీ అధ్యక్షులు- వంగపాటి నాగరాజు, గాదె పుల్లారెడ్డి, చి మట వెంకటేశ్వర్లు,దొడ్డా శ్రీనివాసరావు, షైక్ నాసర్ వలి, సంకురి రాజారావు మాస్టారు పాల్గొన్నారు.



## హెచ్ఐవి-ఎయిడ్స్ నివారణ అవగాహనలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట బస్టాండ్లో శుక్రవారం హెచ్ఐవి-ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. బస్టాండ్ ప్రాంతంలో రోజువారీ ప్రయాణికులు, చారిదారులు, స్థానికులకు హెచ్ఐవి వ్యాప్తి, నివారణ మార్గాలు, చికిత్స సందర్భంగా వివరాలు తెలియజేశారు.కార్యక్రమాన్ని జిల్లా ఆరోగ్య విభాగం, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఐవి ఒక ప్రమాదకర వ్యాధి కానీ, సరైన అవగాహన, జాగ్రత్తలతో దీన్ని నివారించవచ్చు. రక్త పరీక్షలు, సురక్షిత లైంగిక సంబంధాలు, మంచి జీవనశైలి ద్వారా మనమంతా ఆరోగ్యకరంగా జీవించవచ్చు అని అన్నారు. ఆయన బస్టాండ్లోని ప్రయాణికులతో మాట్లాడుతూ వ్యాధి గురించి అపోహలు వదిలేసి అవగాహనతో చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉచిత రక్త పరీక్షలు (హచ్ఐవి టెస్టింగ్), కౌన్సెలింగ్ సెషన్లు, పామ్ప్లెట్లు, బ్యానర్లు ద్వారా అవగాహన కల్పించారు. స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు, ఎయిడ్స్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట మండలం లోని స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూషనల్ ఇన్నోవేషనల్ కౌన్సిల్ ఐఐసి మరియు వ్యవస్థాపక అభివృద్ధి సెల్ ఐ డి సి వారి ఆధ్వర్యంలో ఒక కెరీర్ అవకాశం గా వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణ అనే అంశము మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గురునాథం గోలి డిన్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ ఏ ఎస్ టి ఆర్ ఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ విశ్వవిద్యాలయం వరంగల్ తెలంగాణ నుండి హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు మరియు విద్యార్థుల కెరీర్ అవకాశం గా వ్యవస్థాపకతలో వారి కెరీర్ను మెరుగుపరచుకోవడానికి ప్రేరేపించడానికి మరియు ఆవిష్కరణ ఒక ఆచరణ ఏమైనా మరియు ప్రతి ఫలదాయకమైన ఎలా స్వీకరించాలి అనే దానిమీద వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ కాలేజీ మేనేజ్మెంట్ విద్యార్థుల ను పారిశ్రామిక వేత్త వ్యక్తులుగా తయారు చేయడంలో ఎటువం టి పాత్రను నిర్వహిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమం లో ఐడీసీ కన్వీనర్ సిహెచ్ నాగేశ్వరరావు ఐ డి సి కన్వీనర్ కే సతీష్ పాల్గొన్నారు.

# కుల వ్యవస్థ నిర్మూలనకు పూలే కృషి ఎనలేనిది

**– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసరావు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం, గుంటూరు హిందూ కాలేజ్ నాలుగు కూడళ్ళ సెంటర్ వద్ద గల, మహాత్మ జ్యోతి జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. వారు భారతదేశంలో విద్యా వ్యాప్తికి, కుల వ్యవస్థ నిర్మూలనకు, అసమానతులను రూపుమాపడానికి, సమాజాన్ని, బహుజనులకు అండగా ఉండే విధంగా చైతన్యాన్ని రగిలించారన్నారు. సావిత్రిబాయి పూలే మహిళల విద్యావ్యాప్తి కొరకు, సాయంత్రం వేళల యందు, అట్టడుగు వర్గాల మహిళలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత, సాయంత్రం పూట పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళలకు, బాలికలకు విద్యా వ్యాప్తిని కలిగించి, సమాజ హితంకు ఎంతో పాటుపడినటువంటి మహనీయ దంపతుల కుటుంబం వారిది. భారతదేశ చరిత్రలో లిఖించదగినటువంటి ఒక అధ్యాయం వీరిది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసరావు, దేసు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లానాయకులు మోతే శేషగిరి ,కామేపల్లి



వెంకటేశ్వర్లు, జితేంద్ర గుప్తా, మండల ఓబీసీ నాయకులు మల్లాల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సురేష్ జైన్, నాయకులు శ్రీనివాసరావు, బాబురావు, వెంకటేశ్వర్లు, మరియు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయటం జరిగినది.

# ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ లో ప్రభుత్వం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పట్టణం మరియు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలను మరియు వినతులను చీఫ్ విప్ కి నేరుగా సమర్పించారు. ప్రజల సమస్యలను జీవీ ఓపికగా ఆలకించారు.ప్రజలు ముఖ్యంగా తాగునీరు, రోడ్ల మరమ్మతులు, పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు వంటి పలు అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. వాటిని పరిశీలించిన జీవీ , త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పంపి, నిర్ణీత గడువులోగా పరిష్కార మార్గాలు చూపాలని కార్యాలయ సిబ్బందికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా జీవీ అన్నారు.నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో వినతులు స్వీకరించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత, సర్వీసు సంబంధిత, బదిలీలకు సంబంధించిన మరియు ఇతర పరిపాలనా సమస్యలపై వినతులు సమర్పించారు. ఎస్పీ మొత్తం 15 వినతులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును పరిగణించి, సమయానుకూలంగా పరిష్కారం లభించేలా చూడాలని ఆయన సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం పట్ల పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది అని పేర్కొన్నారు. ఎటువంటి భయాలకు తావివ్వకుండా పోలీస్ సిబ్బంది తమ వినతులు, సమస్యలను నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తెలియజేయ వచ్చని స్పష్టంగా తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కారమైతేనే వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిల పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల్లో నమ్మకం, భరోసా కలిగించే విధంగా వ్యవహరించి, ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఒక కుటుంబం లాంటిది. ప్రతి సభ్యుడు పరస్పరం అర్థం చేసుకొని, సహకార భావంతో పనిచేయాలి. సిబ్బంది సంక్షేమానికి నేను ఎప్పుడూ అండగా ఉంటాను" అని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.

# జ్యోతి రావు పూలే గొప్ప సంస్కర్త

**– జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి**



**గుంటూరు, కలెక్టరేట్ మెజర్ న్యూస్ :** జ్యోతి రావు పూలే గొప్ప సమాజ సంస్కర్త అని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి అన్నారు. జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ సమాజ సంస్కరణలలో అగ్రగామి, భారతీయ సామాజిక న్యాయ ఉద్యమానికి వైతాళికుడైన మహాత్మా జ్యోతిరావు గోవింద్రావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణేలో జన్మించారన్నారు. చిన్న వయసులోనే అణగారిన వర్గాల స్థితిగతులు ఆయనను కదిలించాయని, చదువుపై ఆసక్తితో ముందుకు సాగిన ఆయన, సమాజంలో విద్యే సమానత్వానికి అసలు మూలం అనేది స్పష్టంగా గుర్తించారన్నారు. 1848లో భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి భారతదేశంలోనే తొలి అమ్మాయిల పాఠశాలను ప్రారంభించి, మహిళా విద్యకు కొత్త యుగానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. దళితులు, పేదలు, మహిళలు, అల్పసంఖ్యాక వర్గాల జీవన ప్రమాణాల పెంపు కోసం జీవితాంతం పోరాడిన ఆయన అనేక పాఠశాలలను స్థాపించారన్నారు. పూలే సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి కులవివక్ష, అంధవిశ్వాసాలు, సామాజిక అసమానతలపై గట్టి పోరాటం సాగించారని వివరించారు. తన రచనల ద్వారా బానిసత్వంపై ధైర్యవంతమైన ఆలోచనలను సమాజానికి పరిచయం చేశారని తెలిపారు. మహాత్మా పూలే సేవలు భారతీయ సంస్కర్తలకు, స్వాతంత్ర్యోద్యమ నాయకులకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా హక్కు కోసం ఆయన చూపిన దారి నేటికీ దేశానికి ఆదర్శమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైన ఆయన సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి తదితరులు పాల్గొన్నారు.

# 29న దివ్యాంగులకు క్రీడా పోటీలు

**– జిల్లా దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి దుర్గా భాయి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, "సామాజిక పురోగతికి వికలాంగులకు సమగ్ర సమాజం నిర్మాణం" అనే థీమ్‌తో డిసెంబరు 3వ తేదీన దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా ఎన్.టి.ఆర్ స్టేడియంలో ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల దివ్యంగ ఉద్యోగులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తూ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. వికలాంగుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించేందుకు, సమాజంలో సమానత్వ భావనను పెంపొందించేందుకు ముఖ్య పాత్ర పోషించే ఈ పోటీల్లో తమ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొనే విధంగా జిల్లాలో గల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల అధికారులు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు.




# విద్యార్థులలో పఠనా శక్తిని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**– వెల్దుర్తి ఎంఈఓ ఎండి ఖాసీం**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వెల్దుర్తిమండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసీం వెల్దుర్తి మండలంలోని సిరిగిరిపాడులో గల ఎంపీపీ ఎస్ బిసి పాఠశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు చేశారు మెగాడీఎస్సీ 20 25 ద్వారా వచ్చిన కొత్త ఉపాధ్యాయులు అందరూ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని, పాఠశాలకు సక్రమంగారాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజరయ్యే విధంగా కృషి చేయాలని, తమ క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్న అందరు విద్యార్థులను పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులు మరియు గ్రామస్తుల సహకారం తీసుకోవాలని అన్నారు. సిరిగిరిపాడులోని ఏపీ ట్రైబుల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ స్కూల్ గర్ల్స్ పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ టెస్ట్ ను పరిశీలంచారు.

# కంతేరు గ్రామంలో రైతన్న మీకోసం

**తాడికొండ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారం నాడు కంతేరు గ్రామంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఇంటా తిరుగుతూ ప్రభుత్వం రైతుల సహాయం కొరకు ఇస్తున్న 20వేల రూపాయలను కులమత రాజకీయ బేధాలు లేకుండా అర్హులైన రైతులందరికీ అందజేస్తుందని, అదేవిధంగా సూపర్ సిక్స్ లోని పథకాలు ఉచిత గ్యాస్ సిలిండర్, వృద్ధులకు పెన్షన్ పెంపు, బడికి వెళ్లి చదువుకునే విద్యార్థులకు 15 వేల రూపాయలు ను, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసిందని,త్వరలో ఆడబిడ్డ నిధి కూడా ఈ కూటమి ప్రభుత్వం అందజేస్తుందని, గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి, గ్రామస్తులకు కరపత్రాలు అందజేసి అందిన పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి జయరామయ్య, గ్రామ నాయకులు, జనసేన గ్రామ అధ్యక్షులు బుర్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నీటి నిల్వల నివారణే దోమల నియంత్రణకు సాధ్యం




**తెనాలి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఐతానగర్ వైవిఆర్ కాలనీలో ఫ్రైడే డ్రైడేకార్యక్రమం నిర్వహించారు. మలేరియాశాఖ ఆధ్వర్యంలో ఇంటింటిని సందర్శించి దోమల లార్వాలు పెరుగే అవకాశం ఉన్న మూలాలను తొలగించారు. అనంతరం దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ నీటి నిలువ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవగాహనతోనే దోమల నిర్మూలన సాధ్యమని ప్రజలు గుర్తించాలని కోరారు. తెనాలి పట్టణ సబ్ యూని ట్అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ఇంటి లోపల ఉండే కూలర్లు ఫ్రిజ్లు మరియు రుబ్బురోలల్లో వర్షపు నీరు గాని లేక ఇతర నీటి నిల్వలు లేకుండా జాగ్రతపడాలన్నారు. చెక్ క్లీన్ అండ్ కవర్ విధానం ద్వారా నీటిని నిలవలను పరిశీలించుకొని శుభ్రపరచుకొని వాటిపై మూతలు పెట్టుకొవడం ద్వారా దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా ఆరోగ్యకార్యకర్తలు షేక్ నవీద్ సంకాశరత్ బాబు, మహిళా ఆరోగ్య కార్యకర్త వీరంకి అనిత, ఆశాకార్యకర్త కవులూరి అనసూయ, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ,శానిటరీ సెక్రటరీ కె. ఊరియాపాల్, నగర దీపిక కామేపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యార్థుల దాతృత్వం




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణములోని నారాయణ ఇంగ్లీష్ మీడియం ఈ చాంప్స్ విభాగంలోని విద్యార్థులు దాతృత్వం చాటు కున్నారు. "థ్యాంక్స్ గివింగే, కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కొండమోడు వీరమ్మ కారేనీలోని దీనమ్మ రూరల్ డెవలప్మెంట్ ఆర్ఫన్ చిల్డ్రన్ హెూమ్ అండ్ చిల్డ్రన్ కేర్ సెంటర్ నందు నిత్యావసర సరుకులు పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపార్ గండికోట అనంత కోటేశ్వరరావు మాట్లాడుతూ మా చిన్నారులు చిన్నతనం నుంచే సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు తమ తల్లిదండ్రలు ఇచ్చిన పాకెట్ మనీ దాచు కొని ఈ విధ మైన సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారు సమాజం పట్ల భాధ్యత కలిగిన పౌరులుగా తయారు అవు తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపాల్ గండికోట అనంత కోటేశ్వరరావు, ఏజియమ్ వి. జానకి రామిరెడ్డి, కోఆర్డినేటర్ బాద్రారెడ్డి, ఆర్పి హుస్సిన్, గౌసియా, రిహని. ఫ్రిస్ పన్సిపార్ వెంకటేశ్వరమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## మంగళగిరిలో ఏపీ ఉర్దూ అకాడమీ కేంద్ర కార్యాలయం ఏర్పాటు

### - ఏపీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారుఖ్ షిబ్లీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ కేంద్ర కార్యాలయాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారుఖ్ షిబ్లీ తెలిపారు. శుక్రవారం ఆయన మంగళగిరి లో ఏర్పాటు చేయనున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ కేంద్ర కార్యాలయ భవనాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం ఏపీ రాష్ట్ర ఉర్దూ అకాడమీ కేంద్ర కార్యాలయం విజయవాడ నగర పరిధిలోని భవానిపురంలో ఉందని, త్వరలోనే మంగళగిరి ఆటోనగర్ లోని ఏపీఐఐసీ కార్యాలయం సమీపంలోని భవనంలోకి మార్చుడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు విచ్చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 31 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ స్థాపించి ఐదు దశాబ్దాలు పూర్తి కానున్న నేపథ్యంలో మంగళగిరిలో నూతన కేంద్ర కార్యాలయం నుండి పరిపాలన ప్రారంభించడం జరుగుతుందని ఫారూఖ్ షిబ్లీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ గౌస్ పీర్, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మొహమ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

### - ప్రిన్సిపాల్ నరసయ్య



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సూచనల మేరకు పిడుగురాళ్ల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నాం ప్రిన్సిపాల్ ఎం నరసయ్య ప్రకటనలో తెలియజేశారు. జూనియర్ కళాశాలలో నాలుగు గ్రూపులు ఎంపీసీ, బైపీసి, సీఈసీ, హెచ్ఈసీ, సైన్స్, ఆర్ట్స్ గ్రూపుల జూనియర్, సీనియర్ విద్యార్థులు సుమారుగా 100కు పైన ఉన్నటువంటి విద్యార్థులు ఫీజు కట్టి ఉన్నారు. వారందరూ కూడా ఎడ్యుకేషన్ మినిస్టర్ లోకేష్ విజన్ కి అనుగుణంగా ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ సూచనల మేరకు మా కళాశాల తరపు నుండి టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అంతా కృత నిశ్చయంతోటి, దృఢమైన సంకల్పంతోటి, సంకల్ప్ 2026 అనే లక్ష్యానికి దగ్గరగా చేరువకోటానికి, కృత నిత్యంతో పని చేయటానికి మేమందరం పూర్తిస్థాయిలో వారి యొక్క గైడెన్స్ తూచా తప్పక పాటించడానికి ఈరోజు నుంచి మేమందరం కూడా సంకల్పం చేసుకొని ఉన్నాము. లోకేష్ వారి విజన్ ఏదైతే ఉందో ఆ విజన్ కి తగ్గట్టుగా మా జిల్లా అధికారులు, మా యొక్క ప్రిన్సిపాల్ సూచనల మేరకు మా దగ్గర ఉన్నటువంటి పిల్లలందరూ ఏ బి సి మూడు గ్రూపులుగా డివైడ్ చేసి ఏ అంటే గుడ్ పెర్ఫార్మెన్స్ ఉన్నవాళ్లు, బి అంటే పూర్ పెర్ఫార్మెన్స్ ఉన్నవాళ్లు, సి అంటే ఫెయిల్యూర్స్ క్యాండిడేట్స్ డల్లర్స్ నూ దృష్టిలో పెట్టుకొని వారికి పేనాఫ్ ఫ్యాక్స్ ఈరోజు నుండి 50 రోజులు 24-11-2025 నుండి ఫిబ్రవరి 20వ తారీకు వరకు పేనాఫ్ ఫ్యాక్స్ మాకు ఇస్తున్నారు. ఆ పేనాఫ్ ఫ్యాక్స్ తగ్గట్టుగా విద్యార్థులు అందరినీ మూడు గ్రూపులుగా డివైడ్ చేసి వారికికేర్ టేక్ సిస్టం ఇంప్లిమెంట్ చేయమని సూచిస్తున్నారు. ఆ కేర్ టేక్ సిస్టం ప్రకారం ప్రతి ఒక్క లెక్చరర్ కి వారికి రేసో వైజ్ గా స్టూడెంట్ ను ఎలా చేయటం జరుగుతుంది. మొన్న ఉదయం 9 గంటల నుండి నుండి సాయంత్రం 5 గంటల వరకు మా కళాశాల నడపబడుతుంది. ప్రతి ఒక్క విద్యార్థి సబ్జెక్టు వైజ్ గా గమనించి వారు ఎక్కడ నుండి వెనకబడ్డారో లెక్చరర్స్ ఆ విషయాన్ని గమనించి, వారు ఎక్కడైతే వెనకబడ్డారో ఆ వైపు నుంచి నడిపించి అప్డేట్ చేయటానికి రెమిడీయన్ కోచింగ్ క్లాస్సెస్, స్టడీ అవర్స్ పెట్టి , వీకెండ్ టెస్ట్ పెట్టి ఇలా స్లిప్ టెస్ట్ పెట్టి, విద్యార్థులు ఎక్కడైతే వెనకబడి ఉన్నారో ఆ విషయంలో ముందుకు రాణించే విధంగా ప్రతి ఒక్క లెక్చరర్ తమ వంతు ప్రయత్నం చేయటానికి అదేవిధంగా రాబోయే ఫైనల్ ఎగ్జామ్స్ నేషన్ ఫిబ్రవరి నుండి మార్చి వరకు జరగటానికి మాకు టైం టేబుల్ ఇచ్చారు. ఆ టైం టేబుల్ ప్రకారం మా యొక్క కళాశాలకు విద్యార్థులు ఎవరైతే అటెండ్ అవుతారో వారందరినీ పూర్తిస్థాయిలో విజయవంతంగా సెంట్ పెర్సెంట్ విజయవంతం కావటానికి ప్రతి ఒక్క విద్యార్థినీ కను సైకలలో తీర్చిదిద్దటానికి ప్రిన్సిపాల్ యొక్క సలహాలు సూచనల మేరకు, కళాశాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించి కృషి చేయాలని ఈరోజు స్టాఫ్ మీటింగ్ పెట్టుకుని సంకల్పం చేసుకొని ఉన్నాము. అదేవిధంగా కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోపాటుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉంది. స్థానిక శాసనసభ్యులు సలహాలు సూచనలతో పాటు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులు స్కిల్ డెవలప్మెంట్ హబ్ శిక్షణ ద్వారా ఈ ప్రాంతంలో వెనకబడి ఉన్నవారికి ఉద్యోగ కల్పన కొరకు ఉచిత శిక్షణ ఇప్పించి, నిరుద్యోగ యువతని ముందుకు నడిపించాలని ఎమ్మెల్యే సూచనల మేరకు మా వంతు ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ భాగస్వామ్యం వహించటం జరుగుతున్నది.

## నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ అంతర్జాతీయ ప్రమాణాలకు నాంది

### మలేషియాలోని కర్టన్ యూనివర్సిటీ తో కీలక అవగాహన ఒప్పందం




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ అంతర్జాతీయ ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తూ మలేషియా లోని సారవాక్లో ఉన్న ప్రపంచ ప్రఖ్యాత కర్టన్ యూనివర్సిటీ మలేసియా తో ఒక కీలక అవగాహన ఒప్పందం (యంఓయు) కుదుర్చుకుంది. పరిశోధన మరియు బోధనలో అత్యుత్తమతకు గుర్తింపుపొంది న ఈ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం యన్ఇసి యొక్క గ్లోబల్ ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మలేషియా పర్యాటక శాఖ ఉపమంత్రిగా ఉన్న వైబి దాతుక్ సెబాస్టియన్ టింగ్ చ్యూ యూ ముఖ్య అతిథిగా హాజరై యంఓయు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. యన్ఇసి తరఫున వైస్ చైర్మన్ చక్రవర్తి మిట్టపల్లి, డైరెక్టర్ సుహాసిని మిట్టపల్లి, మరియు కర్టన్ యూనివర్సిటీ తరఫున ప్రొఫెసర్ విన్సెంట్ లీ చియెంగ్ చెన్ ( ప్రో వైస్ ఛాన్సలర్ ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్) యం ఓ యు యూనివర్సిటీ కి చెందిన పలువురు ప్రతిష్ఠాత్మక ప్రతినిధులు పాల్గొన్నారు. ఒప్పందం ద్వారా రెండు సంస్థలు క్రింది అంశాల్లో కలిసి పనిచేయనున్నాయి. ● విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, ● అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, ● సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, ● అంతర్జాతీయ వర్క్ షాప్లు మరియు కాన్ఫరెన్సులు, ● ప్రపంచ స్థాయి జ్ఞాన మార్పిడి మరియు అకడమిక్ సహకారం. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ చక్రవర్తి మిట్టపల్లి మాట్లాడుతూ నరసరావు పేట నుండి ప్రపంచానికి నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులను అంతర్జాతీయ వేదికపై నిలబెట్టే దిశగా మా ప్రయాణం ముందుకు సాగుతోంది. కర్టన్ యూనివర్సిటీ లో ప్రత్యక్షంగా ప్రొఫెసర్ల నుంచి నేర్చుకునే అవకాశం మా విద్యార్థుల భవిష్యత్తుకు అమూల్యమైనదిగా నిలుస్తుందని అన్నారు. డైరెక్టర్ సుహాసిని మిట్టపల్లి మాట్లాడుతూ మా విద్యార్థుల గ్లోబల్ గ్రోత్, అకడమిక్ ఎక్సెలెన్స్, మరియు వ్యక్తిత్వ వికాసం మా లక్ష్యాల్లో ముఖ్యమైనవి. కర్టన్ యూనివర్సిటీ తో ఈ భాగస్వామ్యం విద్యార్థుల కు అంతర్జాతీయ పర్యావరణంలో కొత్త అనుభవాలు కొత్త అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ ఒప్పందం నర్సరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నేర్చుకునే పరిశోధన చేసేందుకు మరియు గ్లోబల్ కలాబొరేషన్లను అనుభవించే ప్రత్యేక వేదికను సిద్ధం చేస్తోంది. మలేషియాలోని కర్టన్ యూనివర్సిటీ తో కుదిరిన ఈ యం ఓ యు, యన్ఇసి విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది.

## గొప్ప మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు




**మంగళగిరి మేజర్ న్యూస్ :** భారతీయ సమాజంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కుల వ్యవస్థ నిర్మూలనకు, లింగ వివక్షతకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిబా పూలే అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడారు. సామాజిక తత్వవేత్త, సంఘ సేవకుడైన మహాత్మా పూలే దేశభక్తితో పాటు మంచి నాయకత్వ లక్షణాలను తొలి నుండి అలవర్చుకున్నారన్నారు. తన బ్రాహ్మణ స్నేహితుని వివాహంలో జరిగిన అవమానం కారణంగా కుల వివక్షతకు-బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడాలని దృఢ సంకల్పం ఆనాడే కలిగిందన్నారు. జనాభాలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించిన పూలే,స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ అనేక పాఠశాలలను నెలకొల్పారన్నారు. తన సహచరి సావిత్రిబాయి పూలే తో కలిసి దేశం లోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను నెలకొల్పి తొలి మహిళా ఉపాధ్యాయిని గా తన భార్యతోనే బోధింప జేశారన్నారు. ప్రజలకు సమాన హక్కుల కోసం"సత్యశోధక్ సమాజ్" సంస్థను ఏర్పాటు చేసి, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, కృష్ణాజిల్లా అధ్యక్షులు కే వి వి సత్యనారాయణ, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, శివరామకృష్ణ, పలగాని హరీష్,దానా గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు





జ్యోతిరావు పూలే విగ్రహాలకు, పూలమాలలు వేసి నివాళులర్పించిన -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద

**నరసరావుపేట మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలోని పలు చోట్ల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించా రు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ కార్యాలయం అనంతరం పల్నాడు బస్టాండ్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి మాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే భార తదేశ తొలి తాత్వికుడు అని చెప్పుకోవచ్చని తెలిపారు. 1827 నవంబర్ 11న మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే సామా జిక సంస్కరణలకు, విద్యా వ్యాప్తికి, దళితులు, శూద్రుల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. 1848లో తమ భార్య సావిత్రీ బాయిని చదువిం చి ఆమెను గ్రామంలో మొట్టమొదటి అశుద్ధ కుల స్త్రీ ఉపాధ్యాయురాలిగా నియమించడం ద్వారా మహిళా విద్యా ఉద్యమానికి బీజం వేశారు. 1851లో పూణేలో మొట్టమొదటి పాఠశాలను స్థాపించారు. 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించారు. 1890లో మరణిం చారు. వర్ణవ్యవస్థ అసమానతలు, బ్రాహ్మణ కులాధిపత్యానికి వ్యతిరేకంగా తీవ్రంగా మాట్లాడారు. తన గులా మ్ గిరి పుస్తకాన్ని రచించారు. ఈ సంస్కరణలు తర్వాత డా. బి.ఆర్. అంబేడ్కర్ వంటి మహాపురుషులకు ప్రేరణగా నిలిచాయని శాసనసభ్యులు తెలిపా రు. జ్యోతిరావు పూలే విద్యను అణగారిన వర్గాలకు అందించడం, మహిళలకు విద్యా అవకాశా లు కల్పించడం, సామాజిక అసమా నతలకు వ్యతిరే కంగా నిర్వహించిన పోరాటాలు ఈ రోజు కూడా సామాజిక న్యాయం సమాన త్వ సిద్ధాంతాలకు మూలస్తంభంగా నిలుస్తున్నా యని డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పల్నాడు నియోజక వర్గంలోని వివిధ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రూ.6.50లక్షల సీఎం సహాయ నిధి ఎల్ఓసీ పత్రాలు అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న ఇరువురి బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 6 లక్షల 50 వేల విలువైన ఎల్‌వోసీ పత్రాలను టీడీపీ నాయకులు శుక్రవారం అందజేశారు. మంగళగిరి పట్టణంలోని టిప్పర్లబజార్‌కు చెందిన కొమ్మారెడ్డి రమేష్ బాబుకు రూ. 3.50 లక్షలు, భగత్‌సింగ్ నగర్‌కు చెందిన చొప్పరపు ఉమా మహేశ్వరరావుకు రూ. 3 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) పత్రాలను టీడీపీ నాయకులు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఎల్‌వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్?కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనారోగ్యం, ఇతర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ నిధి ద్వారా కూటమి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు అధ్యక్షులు కొల్లి వేణు, 31వ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, 31వ ప్రధాన కార్యదర్శి పిల్లి సంపత్ కుమార్, సీనియర్ నాయకులు వింజమూరి చంద్రశేఖర్, గుంటూరు జిల్లా పద్మశాలి సాధికారిక కార్యదర్శి జొన్నాదుల బాలకృష్ణ, బూత్ ఇన్‌చార్జ్ ఆకురాతి లక్ష్మణ్, దామర్ల మోహన్, దామర్ల చక్రవర్తి, షేక్ బాజీ (బచ్చే), చంద్రగిరి చంద్రగిరి రాజా, విన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోత్ రావ్ పూలే 135 వ వర్ధంతి వేడుకలు




**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట పట్టణం లో మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా మాల మహానాడు నరసరావుపేట నియోజ కవర్గం వర్కింగ్ అధ్యక్షులు విస్తల జయరావు అధ్యక్షతన ఘన నివాళులర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ పాల్గొని మాట్లాడుతూ పూలే చిన్న వయసులో అంటరా నిత నం అస్పృశ్యత సతీసాగమనం లాంటి ఎన్నో రకాల వేధింపులు దళితుల మీద అలాగే మహిళల మీద కొనసాగుతున్నప్పుడు అతి చిన్న వయసులో వివా హం చేసుకున్న పూలే గారు తన భార్య సావిత్రి బాయి పూలేని చదివించి ఈ దేశ మొట్టమొదటి మహి ళా ప్రధాన ఉపాధ్యాయురాలుగా చేసి తదుపరి ఎంతో మంది మహిళలకు స్కూలును స్థాపించి విద్యను అందించడంలో సఫలీకృతుడయ్యా డని పూలే ఆశయాలను ఆలోచన విధానాన్ని ప్రభుత్వా లు మరిచిపోయాయని అలాగే ప్రతి మండల కేంద్రాలలో మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలేల ఇరువురి విగ్రహాలను ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటుచేసి వారికి ఘన నివాళులర్పించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం,మాలమహానాడు యూత్ అధ్యక్షు లు కోపూరి సురేష్, రొంపిచర్ల మండలం యూత్ అధ్యక్షులు బుదాటి సాంసోను, పిడతల వెంకట్రావు, సాగళ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో క్రిస్మస్ స్టార్లు ఏర్పాటు



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలో డిసెంబర్ 25 క్రిస్మస్ పండగను పురస్కరించుకొని గ్రామాల్లో క్రిస్మస్ స్టార్ ను ఏర్పాటు చేయటం జరుగుతుందని మాచవరం క్రీస్తు లూథరన్ దేవాలయం పాస్టర్ రెవరెండ్ వై.ప్రభకరావు అన్నారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 25 వరకు నెల రోజులు పాటు చర్చిలో ఉదయ కాలపు ఆరాధనలు జరుగుతాయని ఆయన అన్నారు. మాచవరం జీసస్ గాస్పల్ చర్చి పాస్టర్ పేరం సుందరావు, రోమన్ క్యాథలిక్ మిషన్ మాచవరం చర్చి లో ఫాదర్, తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డాక్టర్ జీవిత ప్రకాష్ మీసాల, పలు చర్చల్లో క్రిస్మస్ పండగ సందర్భంగా ఆరాధనలు ప్రారంభం అయ్యాయి. తెల్లవారి జామున ఉదయం 4 గంటలు నుండి 5 గంటల వరకు ప్రార్థనలు జరుగుతాయి.

## ప్రభుత్వ గ్రేడ్-2 హాస్టల్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ హాస్టళ్ళ లో ఖాళీగా ఉన్న 384 గ్రేడ్ -2 హాస్టల్ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈరోజు అమరావతి వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ ని కలిసి ఆ మేరకు విజ్ఞాపన పత్రం సమర్పించారు.రిటైరైన ఉద్యోగుల ఏసీబీ/ విజిలెన్స్ కేసులు ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉండడంతో,పెన్షన్- పదవీ విరమణ ప్రయోజనాలేవీ అందక,చావాలో బతకాలో మీరే తేల్చాలంటూ వాపోతున్నారని, సత్వరమే కేసులను పరిష్కరించి ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖలో పనిచేసిన ఉద్యోగులకు సంబంధించి దాదాపు 74 ఏసీబీ/విజిలెన్స్ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉన్నాయన్నారు. వీటిలో ఏసీబీ వద్ద 7,కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ వద్ద రెండు, గవర్నమెంట్ వద్ద 33, డైరెక్టర్ బీసీ సంక్షేమ శాఖ వద్ద 4, వివిధ జిల్లా అధికారుల స్థాయిలో 26,కోర్టులలో రెండు ఉన్నాయన్నారు. ఈ విధంగా వివిధ స్థాయిలలో దీర్ఘకాలికంగా కేసులు పెండింగులు ఉండుట వలన ఉద్యోగులు ఎంతో మానసిక వేదన చెందుతున్నారన్నారు. వీరిలో కొంతమంది ఉద్యోగులు ఇప్పటికే పదవీ విరమణ పొంది,పూర్తిస్థాయి పెన్షన్ గాని-ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందలేకపోతున్నారన్నారు. వీరిలో చాలామంది వృద్ధాప్యం-అనారోగ్యాలతో బాధపడుతూ, కేసుల పరిష్కారం కోసం అధికారులను కలువ లేక-కదలలేని స్థితిలో కోర్టులకు తిరగలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం వారు సదరు అంశంపై దృష్టి సారించి,సంబంధిత శాఖల పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించేలా బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారిగా తగు చర్యలు గైకొనాలని క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు.

# ప్రకారం ఆర్భాటం విడచి రైతులను ఆదుకోండి



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు మాని దగాబడుతున్న ధాన్యం రైతును ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివ శంకర్రావు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తో కలిసి కొల్లిపర మండలం శివలూరు, తూములూరు, దావులూరు గ్రామాల్లో కల్లాలోని రైతులను కలిసి ధాన్యం విక్రయంలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీమవరపు రవీంద్రారెడ్డి చీమలదిన్నె విజయ్ మోర్ల మాణిక్యరావు ఆరెమండ నాగిరెడ్డి యార్లగడ్డ వీరబ్రహ్మం జిలుగు ముక్కంటి తదితరులు సమస్యలను ఏకరు పెట్టారు. గత వారం రోజుల క్రిందట రూ. 1450 రూపాయలు ఉన్న బస్తా ధర ఇప్పుడు రూ. 1250, రూ. 1300 కు పడిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. దావులూరు రైతు జిలుగు ముక్కంటి మాట్లాడుతూ రెండు ఎకరాల భూమి గాను ఒక గుంట భూమి నమోదు కాకపోవటం వలన ఆ ధాన్యమును ఏం చేసుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. హార్వెస్టర్ గోతాలు సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. గంటకు రూ. 3200 రూపాయలు తీసుకుంటున్నారని పడిపోయిన వరి చేను నాలుగు గంటలు పడుతుందని తెలిపారు. శివ శంకర్ రావు దావులూరు సచివాలయంలో అధికారులతో మాట్లాడి రైతాంగం ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ తేమశాతం మిషన్లు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులోకి తేవాలని లారీలు గోతాలు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి




**మాచర్ల మేజర్ న్యూస్:** అణగారిన కులాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు,పేద వర్గాలు ,మహిళలు చదువుకోవడానికి కృషి చేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత బహుజ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.మాచర్ల పట్టణంలోని కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సమానత్వం కోసం సమాజంలోని అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించడం కోసం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, అన్యాయాలు దూకుడు విధానాలపై ఉద్యమించిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని ఈరోజు మహిళలు విద్యానభ్యసించుచున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల పుణ్యమయాని అన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు ,మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో నిరుపయోగంగా రెవిన్యూ కచేరి భవనం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరంలో గత కొన్ని సంవత్సరాలుగా బస్టాండ్ సెంటర్లో రెవిన్యూ కచేరి భవనం నిరుపయోగంగా పడి ఉంది. ఒకప్పుడు ప్రభుత్వ పథకాలు ఏవి మంజూరైన ఈ రెవిన్యూ కచేరి భవన్లోనే విఆర్వోలు పంపిణీ చేసేవారు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ రెవిన్యూ కచేరి భవనం చీకటి కార్యకలాపాలకు అడ్డగా మారింది ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఈ రెవిన్యూ కచేరి భవనాన్ని మరమ్మత్తులు చేయించి వాడుకులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు

## కంతేరు గ్రామంలో రైతన్న మీకోసం



**తాడికొండ మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారం నాడు కంతేరు గ్రామంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఇంటా తిరుగుతూ ప్రభుత్వం రైతుల సహాయం కొరకు ఇస్తున్న 20వేల రూపాయలను కులమత రాజకీయ బేధాలు లేకుండా అర్హులైన రైతులందరికీ అందజేస్తుందని, అదేవిధంగా సూపర్ సిక్స్ లోని పథకాలు ఉచిత గ్యాస్ సిలిండర్, వృద్ధులకు పెన్షన్ పెంపు, బడికి వెళ్లి చదువుకునే విద్యార్థులకు 15 వేల రూపాయలు ను, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసిందని,త్వరలో ఆడబిడ్డ నిధి కూడా ఈ కూటమి ప్రభుత్వం అందజేస్తుందని, గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి, గ్రామస్తులకు కరపత్రాలు అందజేసి అందిన పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి జయరామయ్య, గ్రామ నాయకులు, జనసేన గ్రామ అధ్యక్షులు బుర్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పక్క దారి పడుతున్న యూరియా



సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయ రాజు ఫోటో

**దాచేపల్లి, మేజర్ న్యూస్:**నాయకులతో కుమ్మక్కయి యూరియా ని బ్లాక్ మార్కెట్ కి తరలిస్తున్న అధికార యంత్రాంగం తరలిస్తుందని సిపిఎం దాచేపల్లి మండల కార్యదర్శి ఆంజనేయ రాజు ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం దాచేపల్లి లో మీడియాతో మాట్లాడారు.

గత సీజన్ లో రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకోని రబీ సీజన్ కి ఎరువులు రైతులకి అందుబాటులో ఉంచాలని ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో రైతులు ఎరువుల కోసం పడ్డ ఇబ్బందులు అన్ని ఇన్ని కావన్నారు.అయినా ప్రభుత్వ యంత్రాంగం, నాయకులకు రైతాంగం బాధ పట్టనట్టు ఉందని ఆరోపించారు .రబీ సీజన్ దగ్గరకి వచ్చింది చాలా చోట్ల రైతులు నారు పోసి ఉన్నారు, రెండో పంటకు సిద్ధం అవుతున్నారు. ఈ విషయం దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహారించాల్సిన యంత్రాంగం నాయకుల తో కుమ్మక్కయ్యి సరఫరా అయిన ఎరువులను బ్లాక్ మార్కెట్ కి పంపిస్తున్నట్టు తెలుస్తుందన్నారు . ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా రైతుల అవసరాలు దృష్టిలో పెట్టుకొని వ్యవహారించాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రైతులని కలుపుకొని వ్యవసాయ అధికారుల కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తామని ఆంజనేయ రాజు అధికారులను హెచ్చరించారు.

## గురజాల పట్టణంలో అని గ్రేస్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం



**గురజాల మేజర్ న్యూస్ :**గురజాల పట్టణంలో ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి అంకితం గా ఈరోజు గురజాల పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా చేయూత అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అభిమాని చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కావూరి రామారావు సహకారంతో 18 నెలలుగా కొనసాగుతుంది కావూరి రామారావు గారి అన్న కుమారుడు కావూరి విశ్వ పుట్టినరోజు సందర్భంగా ఈ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 18 వ నెలకు సంబంధించిన బియ్యం పండ్లు కూరగాయలు వంట నూనె నిత్యవసర సరుకులు అందరికీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కావూరి రామారావు కి ప్రతినిధిగా గూడూరు జానకిరామ్ ఆశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే ధూళిపాళ్ల



**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధించటం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి బాధితులకు వైద్య సదుపాయాల నిమిత్తం నగదు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు గురువారం పెదకాకాని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తమ ఆరోగ్య సమస్యల నిమిత్తం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 25 చెక్కులను 13,04,758/- రూపాయల మొత్తాన్ని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన సయ్యద్ హమీద్ కి 1,24,990/-డోగిపర్తి సత్యనారాయణకి 58,953/- గోగుల కిరణ్ (చైల్డ్) %జ/రా% గోగుల శివపార్వతి కి 61,521/-చాదరాజుపల్లి ఆదినారాయణ కి 30,000/- షైక్ ఖాతాం బి కి 20,524/- బోర్రు వెంకటేష్ కి 55,000/- శ్రీ రామ రేవంత్ కి 1,15,505/- నూనె దయాకర్ గారికి 61,520/ నంబూరు గ్రామానికి చెందిన శివరాత్రి విజయ లక్ష్మి కి 25,541/-నంబూరు కిషోర్ బాబుకి 50,678/- అరుదుల నవీన్ కి 25,000/- అన్నపురెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి కి 44,360/-నల్లబోతుల పెరమ్మ కి 38,000/- తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన షైక్ బాజీకి 50,450/- కసిందాల లక్ష్మి కి 27,114/- అయనంపూడి రామకృష్ణ (డెత్) అయనంపూడి లక్ష్మి తిరుపతమ్మ కి 51,087/- ఉప్పలపాడు గ్రామానికి చెందిన దూపాటి పద్మ 20,000/-, ఖాగ్గా చిత్తబ్బాయి కి 25,166- బండ్ల లక్ష్మి కి 51,098/ వెంకటకృష్ణ పురం గ్రామానికి గోపిశెట్టి సాంబశివరావుకి 50,000/-, అరుదుల లక్ష్మీన్నారాయణ కి 32,100/-, పెదవల్లి కనక దుర్గారావు కి 71,000/- ఆగతావరప్పాడు గ్రామానికి చెందిన తాడిబోయిన శ్రీమంత్ కి 1,47046/ వెనిగండ్ల గ్రామానికి చెందిన ముదిగొండ తిరుపతమ్మ కి 25,655/- తోట సామ్రాజ్యం కి 42,450/- చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ పాల్గొన్నారు

## రామచంద్రపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం

## రైతుల కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**మంగళగిరి మండలం రామచంద్రపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో అధికార ప్రతినిధులు, రైతు నాయకులు పాల్గొని పలు సూచనలు చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంగళగిరి వ్యవసాయ కమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి శైలజారాణి, డిప్యూటీ తహసీల్దార్ అంకారావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన పంచసూత్రాలు రైతులకు విపులంగా వివరించారు. వారోత్సవాల్లో రైతులు తమ సమస్యలు, సూచనలు వ్యవసాయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. రైతులు దళారుల చెంగు నుంచి దూరంగా ఉండి, ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. ధాన్యం తేమ శాతం 17% లోపు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.....మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో వ్యవసాయ రంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని, ఈ రైతన్న మీకోసం కార్యక్రమం రైతులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించి లాభం పొందాలని సూచించారు. అందుకోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల ఇబ్బందులను తగ్గిస్తూ, కనీస మద్దతు ధరకు అందరికీ న్యాయమైన కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. రైతుల ప్రయోజనాలే తమ లక్ష్యమని జవ్వాది కిరణ్ చంద్ స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో డిజిటల్ తరహా బరువుల కొలతలు, తేమశాతం పరీక్షలు, పారదర్శక చెల్లింపులు వంటి ప్రక్రియలను ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు జవ్వాది కిరణ్ చంద్ చెప్పారు. ...రైతు సంఘం అధ్యక్షుడు కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఐటీ రంగంతో పాటు వ్యవసాయానికి కూడా విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ధాన్యం మద్దతు ధరల్లో భాగంగా 75 కేజీల గ్రేడ్%–ూ% రకం రూ.1792, 75 కేజీల కామన్ రకం రూ.1777 గా ఉన్నట్లు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాదాల రమేష్ బాబు, రామచంద్రపురం రైతులు, కూటమి నాయకులు, గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజావేదిక ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

## ఎమ్మెల్యే ప్రజా వేదికల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు



**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రజల సమస్యల పరిష్కారానికి అచంచలమైన నిబద్ధత చూపిస్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదికలో నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రజలు అశేషంగా పాల్గొన్నారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వెంటనే పరిష్కారం కోసం అందుబాటులో ఉండటం వల్ల ఎమ్మెల్యే చదలవాడా అరవిందబాబుపై ప్రజల్లో అపారమైన నమ్మకం ఏర్పడింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఎమ్మెల్యే నిర్వహించే ప్రజా వేదికల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నా రు. ఎమ్మెల్యే కార్యాలయంలో విన్నవించిన సమస్యలకు తక్షణమే పరిష్కారం కనుక్కొనే అవకాశం ఉందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడటానికి కారణం.ప్రజా వేదిక సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడా అరవిందబాబు ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను వివరంగా అర్థం చేసుకుని, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో సంప్రదించి, వాటి పరిష్కారాని కి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రజల సమస్యల కు త్వరిత పరిష్కారం కల్పిం చేందుకు ఎమ్మెల్యే నిరంతర ప్రయత్నాలకు నిదర్శనంగా నిలిచింది. ప్రజల సమస్యల పరిష్కారానికి తమకు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను అందిస్తానని ఎమ్మెల్యే చదలవాడా అరవిందబాబు పేర్కొన్నారు. ఈ ప్రజా వేదిక ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు చూపుతున్న అంకితభావం, ప్రజల మధ్య మంచి అవగాహనను మరింత బలోపేతం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి టిడిపి కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

## - ఎమ్మెల్యే బూర్ల





**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం లో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా॥ బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజల వద్దకే పాలన అనే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. అదే స్ఫూర్తితో నేడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం లో ఉన్న ప్రతి శాసన సభ్యులు ప్రజా సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడం జరుగుతుంది. ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి ఎలాంటి సమస్యలు లేవు, కొత్తగా విడో పెంక్షన్స్ పై కొన్ని సమస్యలు వస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం రీ సర్వే పారదర్శకంగా చేయకపోవడంతో ఎక్కువగా భూ సంబంధ సమస్యలు వస్తున్నాయి. దీర్ఘకాలి కంగా ఉన్న రెవెన్యూశాఖ, భూ సంబంధ సమస్యలపై ఎక్కువశాతం మంది వినతులు సమర్పించడం గమనార్హం. ఇంటి నిర్మాణ కోసం ప్రభుత్వం ఇచ్చే లబ్ధి పొందాలని చూసే వారికి బీసీలకు, ఎస్సి ఎస్టీ లకు అదనంగా లబ్ధిదారుల కు 50వేల రూపాయల ను ఇవ్వడం జరిగింది. వైసీపీ హయాంలో లబ్ధిదారుల కు ఇచ్చిన ఇళ్లస్థలలు వద్దన్నా వారికి టిడ్కో ఇళ్లను ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అందుకు అనుగుణంగా అధికారులు నాయకులు పనిచేయా లని ప్రజల సమస్యలను విని అర్థం చేసుకొని అధికారులతో ఆ పనులు పూర్తి చేయించాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ వజ్ర శ్రీ,, గుంటూరు ఈస్ట్ తహసిల్దార్ సుభాని, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, ఏవో విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, కూటమి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, గంధం సురేష్, మండల స్థాయి స్థాయి అధికారు లు, కూటమి నాయకులు, బాధితులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి ఘనంగా నివాళులు

- కూటమి ప్రభుత్వం బీసీ వర్గాలకు అన్యాయం చేసింది
- రాబోయే వైసిపి ప్రభుత్వంలో బీసీలకులి లిన్యాయం చేస్తాం
- వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట స్థానిక గుంటూరు రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వందలాదిమంది కార్యకర్తల్లో కలిసి పల్నాడు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో అట్టడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరిచి వారి అభివృద్ధికి దోహదపడి మహాత్మ అనే బిరుదుతో కొనియాడబడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ని సమాజలోని మహిళ లను ఉద్ధరించాలనే ఉద్దేశంతో తన సతీమణి సావిత్రిబాయి పూలే ని అధ్యాపకురాలిగా చేర్చి మహిళలలో చైతన్యం తెచ్చి వారికి విద్యాభ్యాసం నేర్పించి వారిని అభివృద్ధి పథం వైపు నడిపించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో 27 మంత్రి పదవుల్లో 11 స్థానాలు బిసి లకు 17 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 బిసి లకు 8 రాజ్యసభ స్థానాల్లో 4 బిసి లకు కేటాయించిన ఘనత వైయస్ జగన్మోహనరెడ్డి కే దక్కుతుందని 50% పదవులను బీసీలకు కేటాయించి వారికి సముచిత స్థానాన్ని కేటాయించి అన్ని కార్పొరేషన్ పదవులు చైర్మన్ పదవుల్లో మరియు అన్ని రంగాల్లో బీసీలకు 50 శాతం కేటాయింపులు చేసినది దేశంలో ఒక్క వైయస్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. నరసరావుపేటలో బీసీ భవన్ కొరకు గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో 15 సెంట్లు స్థలం కలెక్టరేట్ వద్ద కేటాయించడం జరిగింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ స్థలాన్ని క్యాన్సిల్ చేసి అంగన్వాడి సెంటర్ మరియు ఇతర భవనాలకు మళ్ళించడం జరిగింది. బీసీ భవన్ కొరకు రాజీవ్ స్వగృహ వద్ద స్థలం కేటాయింపు కొరకు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన పంపిస్తే ప్రభుత్వం దీన్ని నిరాకరించడం జరిగింది. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే బీసీ వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ బీసీ భవన్ కొరకు స్థలం కేటాయించలేకపోవటం దురదృష్టకరమని, తక్షణమే బీసీ భవన్ కొరకు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఇప్పుడు బీసీ భవన్ నిర్మించని పక్షంలో రేపు వచ్చేది జగనన్న ప్రభుత్వమే అని సావిత్రిబాయి పూలే గారి పేరు మీద రాబోయే రోజుల్లో బీసీ భవన్నిర్మిస్తామని కచ్చితంగా రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బిసి వర్గాలకు మంచి రోజులు వస్తాయన్నారు. వైసిపి హయాంలో 40 సంవత్సరాలు దాటిన బీసీ మహిళలకు 15000 చొప్పున ఇవ్వడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం బీసీలకు మొండి చేయి చూపి ందని బిసి వర్గాల వారు ఆలోచన చేయాలని రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకొని బీసీల అభివృద్ధికి పాటుపడాలని ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** బిజాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. లేప్రసి విభాగ రాష్ట్ర సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్.దేవసాగర్, దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించి సూచనలు చేశారు. కుష్ఠి వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వస్తుందని, తుమ్మడం, దగ్గడం వలన ఈ క్రిములు వ్యాప్తి చెందుతాయని వ్యాధి లక్షణాలు కనిపించేందుకు ఐదు నుండి ఏడు సంవత్సరాల కాలం పడుతుందని తెలియజేశారు. ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియర్ మెడికల్ అధికారి డాక్టర్ అనూష, డాక్టర్ అర్చన, డిప్యూటీ ఫార్మా మెడికల్ అధికారి డాక్టర్ సి.ఇందిరా, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు, కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటేష్, ఆరోగ్య కార్యకర్త నూర్జహాన్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి-ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట బస్టాండ్‌లో శుక్రవారం హెచ్ఐవి-ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. బస్టాండ్ ప్రాంతంలో రోజువారీ ప్రయాణికులు, చారిదారులు, స్థానికులకు హెచ్ఐవి వ్యాప్తి, నివారణ మార్గాలు, చికిత్స సందర్భంగా వివరాలు తెలియజేశారు.కార్యక్రమాన్ని జిల్లా ఆరోగ్య విభాగం, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపీఏసియస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఐవి ఒక ప్రమాదకర వ్యాధి కానీ, సరైన అవగాహన, జాగ్రత్తలతో దీన్ని నివారించవచ్చు. రక్త పరీక్షలు, సురక్షిత లైంగిక సంబంధాలు, మంచి జీవనశైలి ద్వారా మనమంతా ఆరోగ్యకరంగా జీవించవచ్చు అని అన్నారు. ఆయన బస్టాండ్‌లోని ప్రయాణికులతో మాట్లాడుతూ వ్యాధి గురించి అపోహలు వదిలేసి అవగాహనతో చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉచిత రక్త పరీక్షలు (హచ్ఐవి టెస్టింగ్), కౌన్సెలింగ్ సెషన్లు, పామ్‌ప్లెట్లు, బ్యానర్లు ద్వారా అవగాహన కల్పించారు. స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు, ఎయిడ్స్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కి నివాళులర్పించిన చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు, మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన.ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పూలే సేవలు మరువలేనివి

### - ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పులే 135 వ వర్ధంతి వేడుకలు స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే దేశానికి అందించిన సేవలను ఆయన కొనియాడారు. తొలుత పులే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పక్కా గృహం లేని లబ్ధిదారులు ఈనెల 30వ తేదీలోగా పిఎంఏవై పథకం కింద పేరు నమోదు చేసుకోవాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో పక్క గృహం లేని లబ్ధిదారులు ఈనెల 30వ తేదీల్లోగా పీఎం ఏవై 2.0 గ్రామీణ పథకం కింద పేరు నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** రచయిత, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను దుగ్గిరాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాస్కర్ రావు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప నాయకులు గా కొనియాడారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించటమే కాకుండా స్వయంగా తన భార్య సావిత్రిబాయి పూలేని చదివించి టీచర్ని చేసి ఎంతో మంది మహిళలకు ప్రేరణగా నిలిచారని భాస్కరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రైతు సంఘ సమావేశం

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో రైతు సంఘ సమావేశం జరిగింది. సమావేశమునకు జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు అధ్యక్షత. వహించి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యం మద్దతు ధర ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిలకడగా పసుపు ధరలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో పసుపు ధరలు నిలకడగా ఉన్నాయి. క్రయ విక్రయాలు కూడా నామాత్రంగా ఉండడంతో ధర నిలకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# మెగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందండి

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** మంగళగిరి లో విటి జేఎం మరియు ఐ వి టి ఆర్ డిగ్రీ కాలేజీలో నేడు జరుగు మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువకులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలిపారు.

# అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 18వ అఖిల భారత మహాసభలు ఆంధ్ర ప్రదేశ్ లో జరగడం మన రాష్ట్రానికే. గర్వ కారణమని, డిసెంబర్ 31న బిఆర్ స్టేడియం లో జరిగే అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని జెట్టి బాలరాజు కోరారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం వార్డు సచివాలయం 1 లో జరుగుతుందని నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ శుక్రవారం తెలిపారు.ఉదయం 10 గంటలకు ఛైర్మన్ సుబ్బమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగుతుందని పలు అభివృద్ధి పనులకు సంబంధించి సమావేశం లో చర్చించి తీర్మానం చేయటం జరుగుతుందన్నారు.

# సచివాలయాల్లో సిబ్బంది కొరతతో ప్రజల ఇక్కట్లు




**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని పలు గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో ఎటువంటి పనులు కైనా సచివాలయానికి వెళ్లాల్సి వస్తుందని అయితే సిబ్బంది లేకపోవడంతో పనులు నత్త నడకన నడుస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు అలాగే ఆయా గ్రామాల్లో విఆర్వోలు కూడా కొరత ఉందని రెవెన్యూ సమస్యలపై వెంటనే పరిష్కరించాలంటే కచ్చితంగా వీఆర్వోలు అందుబాటులో ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒకప్పుడు 9 మంది విఆర్వోలు ఉండే మాచవరం మండలంలో ప్రస్తుతం తక్కువ మాత్రమే పని చేస్తున్నారని, సచివాలయం నకు ఒక్కరూ చొప్పున విఆర్ఓ లు ఉండాలి కి అంతమంది లేరు.సచివాలయం సిబ్బంది కొరత ఉందినీ జనరల్ బాడీ సమావేశానికి వచ్చి సిబ్బంది లేరు చెప్పారు.మిగతా వారిని కూడా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాచవరం మండలానికి కేటాయించాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.

# భారత గడ్డపై సిపిఐ కి వంద సంవత్సరాలు

## డిసెంబర్ 26న సిపిఐ శత వార్షికోత్సవం జయప్రదం చేయండి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న సిపిఐ శత వార్షికోత్సవం జయప్రదం చేయండి అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు నిచ్చారు. నరసరావుపేట లోని పార్టీ కార్యాలయం లో సిపిఐ ఏరియా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తు న్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ 100 సంవత్స రాలు అలుపెరగని పోరాటాలు నిర్వహించిందని ఈ సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన శత వార్షికోత్స వాన్ని జయప్రదం చేయాలని కాసా రాంబాబు అన్నారు. డిసెంబర్ 3 తేదీన ఏరియా కౌన్సిల్ సమావేశం శాఖ సమావేశాలు పూర్తి చేయాలని డిసెంబర్ 26 నాటికి పార్టీ సభ్యత్వం పూర్తిచేసి శత వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్నో పోరాటాలు చేసినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అనేకమంది అమరులు ఎన్నో త్యాగాలు చేశారని పేదలకు నివేశ స్థలాలు మరియు బడుగు బలహీన వర్గాల కోసం బంజర భూమిని పంచిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన సిపిఐ సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య సిహెచ్ నాగేశ్వరావు వైదన వెంకట్ కోయాసీను ఎస్కే చిన్న సైదా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై స్కూల్ బస్సుల డ్రైవర్లకు అవగాహన

## – ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిటిఓ సంజీవ్ కుమార్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్ లకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ పిడుగురాళ్ల యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా బస్సులు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్కూల్ విద్యార్థులను బస్సులోకి ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు, తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు బస్సులలో విద్యార్థులు నిలబడకుండా సీటు లో కూర్చునే విధంగా చూడాల్సిన బాధ్యత బస్సు డ్రైవర్, క్లీనర్ పై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఓ సంజీవ్ కుమార్ తో పాటు పిడుగురాళ్ల యూనిట్ రవాణా శాఖ అధికారి రాంబాబు, జూనియర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావు, ఆఫీస్ సిబ్బంది, పలు పాఠశాల బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు టీడీపీ కార్యాలయంలో



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సంస్కరణలకు, విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసారని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారని, వెనుకబడిన కులాల ప్రజలకు సమాన హక్కుల కోసం పోరాడరని అన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ తురక వీరస్వామి ప్రసంగిస్తూ.. జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు అని, బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో ప్రారంభించన మహోన్నత నాయకుడు అని మహాత్మ జ్యోతి రావు పూలే ని కొనియడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మహిళా నాయకులు చల్లగుండ్ల సీత, రైల్వే సభ్యురాలు రాధా, తాళ్ళ నిర్మల, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు పాండురంగ శ్రీను, టీడీపీ రూరల్ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, వల్లెపు రామకృష్ణ, కార్ సైదా,కొమ్మినేని రామచంద్రరావు, చల్లగుండ్ల బిక్షమయ్య ( మాజీ సర్పంచ్ ) దళిత నాయకులు మంద డేవిడ్, వర్ల రత్నం, కందిమల్ల శ్రీను, గంగరాజు, గుత్తికొండ సుభాని, ఎడ్లపల్లి శివ, జనసేన నాయకులు కామిశెట్టి రమేష్, కాసిం సైదా, బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, వడ్లమూడి వెంకయ్య చౌదరి, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ ను కలసిన విశ్లేషణ ఇంచార్జ్

## – సయ్యద్ అమీర్ అలీ

**బెల్లంకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ సూచనలతో పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్అలి పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ని కలిసి తనని పెదకూరపాడు నియోజవర్గం బెల్లంకొండ మండలంలో పార్టీ బలహీనంగా ఉన్న బూతుల్ని విశ్లేషించి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి విశ్లేషణ చేయటానికి అబ్జర్వర్ గా నియమించారని, పరిచయం చేసుకొని , ఎమ్మెల్యే చేపట్టిన ప్రజల వద్దకు ప్రవీణ్- 100 రోజులు 100 గ్రామాలు - కార్యక్రమంలో పాల్గొని 11వ బూత్ లో మండల పార్టీ కన్వీనర్ అక్కల వెంకట రామిరెడ్డి, క్లస్టర్ యూనిట్ షేక్ అబ్దుల్ రసూల్, ఆ బూత్ కన్వీనర్ కుడుముల హనుమంతరావు, కో కన్వీనర్ నారాయణపురపు రవీంద్రబాబు లతో 11వ బూతులోని ఓటర్ల వివరాలు సామాజిక వర్గాల వారీగా వివరాలు ఆ బూతులో మన పార్టీ ఎందుకు వీక్ గా ఉంది అనే విషయాల మీద విశ్లేషణ చేసి ఎటువంటి చర్యలు చేపడితే పార్టీ బలోపేతం అవుతుందనే విషయాల మీద విశ్లేషణ చేయడం జరిగింది.



# బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ పై అవగాహన సదస్సు



**నరసరావుపేట మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ జారీచేసిన జి.ఓ.యం.యస్. నెం. 225, తేది. 12.11.2025 ద్వారా అనధికార ముగా నిర్మించిన భవనములు రెగ్యులరైజ్ చేసుకొనుటకు జారీచేసిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బి.పి.యస్- 2025) పై శుక్రవారం న పట్టణం లోని యస్.యన్.ఆర్. కన్వెషన్ నందు పల్నాడు జిల్లాలో ఉన్న అన్ని మునిసిపాలిటిలోని టౌన్ ప్లానింగ్ స్టాప్కి డబ్ల్యూ.పి.ఆర్.యస్ మరియు లైసెన్స్ టెక్నికల్ పర్సనల్స్ తో అవగాహన సదస్సును శ్రీయుత ప్రాంతీయ ఉప సంచాలకులు, టౌన్ %ఽ% కంట్రీ ప్లానింగ్, గుంటూరు వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ అధికారులు మరియు లైసెన్స్ టెక్నికల్ పర్సనల్స్ లకు ఈ పథకాల యొక్క అమలు ప్రక్రియ,




దరఖాస్తు డువులు, అర్హత ప్రమాణా లు, దరఖాస్తు విధానం మరియు పీనలైజేషన్ ఛార్జీల గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సు నందు గౌరవ ప్రాంతీయ ఉప సంచాల కులు, టౌన్ %ఽ% కంట్రీ ప్లానింగ్, మునిసిపల్ కమీషనర్, పల్నాడు జిల్లాలో అన్ని మునిసి పాలిటి లోని టౌన్ ప్లానింగ్ స్టాప్, డబ్ల్యూ, పి.ఆర్.యస్ మరియు లైసెన్స్ టెక్నికల్ పర్సనల్స్ పాల్గొన్నారు.

# ఆర్థిక చోదక శక్తిగా సీఎం చంద్రబాబు, అమరావతిలో బ్యాంకింగ్ రంగం బలోపేతం

- **అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేరువ చేసేలా నిర్ణయాలు**
- **దేశానికి అమరావతి రాజధాని రోల్ మోడల్**
- **ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**సీఎం చంద్రబాబు నాయుడు ఆర్థిక చోదకశక్తిగా నిలుస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక పాత గుంటూరుకు చెందిన బంకా మహాలక్ష్మికి రూ. రూ.3,02,316 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే నసీర్ ఆమె స్వగృహానికి స్వయంగా వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతి రాజధానికి ఆర్థిక మణిహారంగా బ్యాంకింగ్ రంగం నిలవబోతుందని చెప్పారు. అమరావతి రాజధానిలో ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. సీఐఐ సమ్మిట్ లో 46 కంపెనీలు రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతి రాజధాని దేశానికే రోల్ మోడల్ గా మారబోతుందని స్పష్టం చేశారు. రాజధానిలో బ్యాంకింగ్ రంగం బలోపేతం కావడంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేరువ కానుందని చెప్పారు.



ఇప్పటికే సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు ఆర్థిక ఆసరా కల్పించామని వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.6.50 కోట్లకుపైగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని తెలిపారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా తమ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు.

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ



**యడ్లప (చిలకలూరిపేట), మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నందుకు కూటమిప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. 47 మంది లబ్ధిదారులకు రూ.21.61 లక్షల విలువైన నగదు చెక్కుల్ని స్వయంగా పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి - కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** :అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని, ఆహారం సరఫరా అనంతరం శుభ్రం చేయాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్నందున, అందుకు తగిన విధంగా పరిశుభ్రత పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అమరావతి రోడ్ లోని క్యాంటీన్ లో పలుమార్లు చెప్పినా శుభ్రత విషయంలో నిర్లక్ష్యంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, పనితీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. డస్ట్ బిన్లను భోజనం చేసే ప్రాంతానికి దూరంగా ఉంచాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు జిఎంసి నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు.

# ఘనంగా మెట్ల పూజ కార్యక్రమం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్** :దుగ్గిరాల గ్రామం లోని పాత లాకులు వద్ద గల శ్రీ మణికంఠ సుబ్రమణ్య స్వామి ఆలయంలో మెట్ల పూజ. కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు . ఆలయ అర్చకులు రవి రాజా శర్మ ఆధ్వర్యంలో మెట్ల పూజ నిర్వహించగా అయ్యప్ప స్వాములు, భక్తులు, పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# లిఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మస్తాన్ వలిలి



**యడ్లపాడు(చిలకలూరిపేట), మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గా పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన షేక్ మస్తాన్ వలి ఎన్నికయ్యారు.వీరి నియామకానికి సహకరించిన ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జయరాజు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు శివ, జిల్లా నాయకులకు నూతనంగా ఎన్నికైన కార్యదర్శి మస్తాన్ వలి కృతజ్ఞతలు తెలియజేశారు.